అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

## ఆ చెత్త మాకొద్దు

అలహాబాద్: అమృత్ తెలంగాణ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను ప్రయాగరాజ్‌లోని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు నిర్ణయించడంపై స్థానికబార్‌అసోసియేషన్ మండిపడింది.ప్రతిపాదిత బదిలీని వ్యతిరేకిస్తూ మంగళవారం నిరవధిక సమ్మెను ప్రారంభించింది.న్యాయవాదులు హైకోర్టు మూడవ నెంబరు గేటు వద్ద ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారీ విలేకరులతో మాట్లాడుతూ తమ నిరసన ఏకోర్టుకు లేదా ఏ జడ్జికి వ్యతిరేకం కాదని చెప్పారు. న్యాయ వ్యవస్థకు ద్రోహం చేసిన వారికి వ్యతిరేకంగానే తాము ఆందోళన చేస్తున్నామని అన్నారు. సుప్రీంకోర్టు నిరంకుశత్వాన్ని నిలువరించాలని కోరారు. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడాన్ని అనుమతించవద్దని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మా పోరాటం అవినీతికి పాల్పడిన వారి పైనే.పారదర్శకత లోపించిన వ్యవస్థ పైనే.బదిలీఆదేశాన్నిపున్ణపరిశీలించి ఉపసంహరించుకోవాలన్నదే మా డిమాండ్' అని అనిల్ తివారీ స్పష్టం చేశారు.

## సొరంగంలో మరో మృతదేహం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాద ఘటన తీరని వ్యథగా మారింది. ప్రమాదం జరిగి నెల రోజులు దాటగా.. మంగళవారం మరో ఇంజనీర్ మనోజ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. ఆయన జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఉన్నావ్ జిల్లా బంగార్మౌ గ్రామానికి చెందిన వారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కాగా, ఇప్పటి వరకు బయటపడిన రెండు మృతదేహాలూ ఇంజనీర్లవే. మరో ఆరుగురి కార్మికుల ఆచూకీ తెలియరాలేదు. సైట్ ఇంజనీర్ గురుప్రీత్ మృతదేహాన్ని ఈ నెల తొమ్మిదిన వెలికితీశారు. ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదం తర్వాత రెస్క్యూ టీం తమ ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేస్తున్నా.. సొరంగంలో వాతావరణం అనుకూలించడం లేదు. అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ చివరి 50 మీటర్ల పరిధిలో అత్యంత భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

సంపుటి: 01 సంచిక : 174. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.26.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# మూతబడిన స్కూళ్లు తెరిచేదెప్పుడు?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర బడ్జెట్ లో గతేడాది 7.77 శాతం నిధులు కేటాయిస్తే, ఈ ఏడాది 7.51 శాతానికి తగ్గించారని విద్యాశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మంగళవారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా ఆమె మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సర్కారు పెట్టకపోగా నిధులను తగ్గిస్తున్నదని తెలిపారు. ఈ నిధులతో విప్లవాత్మక మార్పులు ఎలా తెస్తారని ప్రశ్నించారు. పాఠశాల విద్యకు కేటాయించిన నిధులు జీతభత్యాలకే సరిపోతాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో సమగ్ర శిక్ష అభియాన్‌కు కేంద్రం మూడో విడత నిధులను వినియోగించుకోలేకపోయామని తెలిపారు. పీసీసీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో 6,000 పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ హయాంలో 1,913 పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు మూతపడ్డ అన్ని పాఠశాలలను తెరిపించారా? అని ప్రశ్నించారు. మరో 4 వేల స్కూళ్లను సర్దుబాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. 257 గ్రామ పంచాయతీల్లో స్కూళ్లు లేవని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 3,60,000 మంది విద్యార్థులు తగ్గారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుని, బీఆర్ఎస్ ప్రభావం ఇంకా కొనసాగుతున్నదనీ, ఆ ప్రభావంతోనే పిల్లలు బయటికి వెళ్లిపోతున్నారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచేందుకు ఒక్కొక్కటిగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

సబితా ఇంద్రారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, బీఆర్ఎస్ హయాంలో మన ఊరు-మన బడి కోసం రూ.3,000 కోట్లతో 9,000 స్కూళ్లను డిజిటల్ క్లాసెస్ ప్రారంభించినట్టు తెలిపారు. ఒక్కో స్కూలుకు రూ.5 లక్షల కేటాయించామనీ, ఎక్కువ మంది విద్యార్థులున్న స్కూళ్లను తొలి దశలో ఎంపిక చేసినట్టు వివరించారు. వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో రూ.30 లక్షలలోపు పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించాలని కోరారు. మిడ్డే మీల్స్ వర్కర్లకు వేతనాన్ని రూ.1,000 నుంచి రూ.3,000కు పెంచినట్టు తెలిపారు. వారి వేతనాన్ని రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టళ్ల విద్యార్థులకు సన్నబియ్యం ఇచ్చినట్టు వెల్లడించారు. బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జోక్యం చేసుకుని, కేజీ టు పీజీ ఉచిత విద్య సలహా నాడు పరిశ్రమల శాఖ మంత్రిగా తాను ఇస్తే నాటి పాలకులు పాటించలేదని తెలిపారు. ఇందుకు సబితా ఇంద్రారెడ్డి, ప్రస్తుత పాలకులకు చెప్పి అమలు చేయించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో తెలంగాణలో విద్యా హక్కు చట్టం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారని గుర్తుచేస్తూ, ప్రస్తుతం ఆయన ఉన్నందున అమలు చేయాలని డిమాండ్ చేశారు.




కొడంగల్ కే కాదు రాష్ట్రానికి ముఖ్యమంత్రి

సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో విద్యా వాలంటీర్లను నియమించారనీ, రాష్ట్రమంతటా నియమించాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. కొడంగల్ పాలిటెక్నిక్‌ను మాత్రమే అప్‌గ్రేడ్ చేశారని చెప్పారు. సీఎం కొడంగల్‌కు మాత్రమే సీఎం కాదనీ, రాష్ట్రానికి సీఎం అని వ్యాఖ్యానించారు.

అంతా బాగుంటే

40 వేల దరఖాస్తులు ఎలా తగ్గాయి?

గురుకులాల వైపు చూసేందుకు ప్రజలు భయపడుతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్టు అంతా బాగుంటే 51 వేల సీట్లున్న ఐదో తరగతిలో ప్రవేశాల కోసం గతేడాది 1.20 లక్షల దరఖాస్తులు వస్తే, ఈ ఏడాది 80 వేలు మాత్రమే వచ్చాయనీ, 40 వేల దరఖాస్తులు ఎలా తగ్గాయని ప్రశ్నించారు. ఎస్సీ గురుకులాల్లో ఐదు డిగ్రీ కాలేజీలను మూసేశారనీ, 238 జూనియర్ కాలేజీలను వేరే దగ్గర విలీనం చేసేందుకు ఆలోచిస్తున్నారని ఆరోపించారు. సీఓఇ గురుకులాల నుంచి ఎంబీబీఎస్ సీటు పొందిన వారికిచ్చే రూ.50 వేల ప్రోత్సాహకం, ఇంజనీరింగ్‌కు ఎంపికైన వారికిచ్చే ల్యాప్ టాప్ లను ఆపేశారని తెలిపారు. గురుకులాల్లో పరిస్థితులపై ఏసీబీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లతో చేయించిన తనిఖీల రిపోర్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు ఫైలును ఎందుకు క్లియర్ చేయించడం లేదని ప్రశ్నించారు. యూనివర్సిటీల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తీసేసి గవర్నర్లకు అప్పగించేందుకు యుజీసీ ప్రయత్నిస్తున్నదనీ, దాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ మనవడు ముక్కు మూసుకోలేదా?:సీతక్క

హాస్టళ్లలో నాడు పరిస్థితులు ఎలా ఉండేవో తెలుసని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సాక్షాత్తు మాజీ సీఎం కేసీఆర్ మనవడు హాస్టళ్లలో టాయిలెట్ల పరిస్థితి చూసి ముక్కు మూసుకున్నారని గుర్తుచేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి 3 రోజుల ముందు బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని కొన్ని స్కూళ్లలో ప్రారంభించారంటే విద్య, విద్యార్థుల పట్ల బీఆర్ఎస్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

# క్రికెట్ బెట్టింగ్‌కు యువకుడి బలి


మేడ్చల్ :అమృత్ తెలంగాణ: క్రికెట్ బెట్టింగ్ భూతం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. ఈ యాప్‌లో లక్ష రూపాయలు పోగొట్టుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాకు చెందిన రమణ- కనకమ్మ దంపతులు 25 ఏండ్ల కిందట ఉపాధి నిమిత్తం మేడ్చల్ జిల్లాలోని గుండ్లపోచంపల్లికి వచ్చారు. వారి ఏకైక కుమారుడు సోమేష్(29) దేవరయాంజల్ ప్రాంతంలోని ఓ ప్రయివేటు పరిశ్రమలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసేవాడు. ఐదేండ్ల కిందట తన సోదరి వివాహం కోసం తెచ్చిన కొంత డబ్బును బెట్టింగ్‌లో పోగొట్టాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించుకున్నాడు. అప్పటి నుంచి బెట్టింగ్‌ల జోలికి వెళ్లలేదు. తాజాగా మళ్లీ సోమవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్ష రూపాయలు ఓ బెట్టింగ్ యాప్‌లో



పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని మంగళవారం ఉదయం ఫోన్‌లో తన బాల్య మిత్రుడికి చెప్పి బాధపడ్డాడు. తాను ఆత్మహత్య చేసుకుంటానని, బెట్టింగ్‌లో పెట్టిన డబ్బులు కంపెనీకి సంబంధించినవని చెప్పాడు. డబ్బులు సర్ది ఏ ఇబ్బందీ లేకుండా చూద్దామని మిత్రుడు నచ్చజెప్పినా వినకుండా సోమేష్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకు ఏడు నిమిషాల ముందు తన మిత్రుడికి వాట్సాప్ ద్వారా లోకేషన్ పంపించాడు. వెంటనే స్నేహితులు అక్కడికి చేరుకునే సరికే ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాలని సోమేష్ తల్లిదండ్రులతోపాటు మిత్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి విషాదం మరే కుటుంబంలోనూ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ డిమాండ్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఆ శాఖ తెలిపింది. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4:39 గంటలకు, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి (17,162 మెగావాట్లు) చేరుకుంది, ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో గరిష్ట డిమాండ్ 15,623 మెగావాట్లుగా నమోదైంది అలాగే రోజువారీ విద్యుత్ వినియోగం కూడా 331.161 మిలియన్ యూనిట్లకు చేరింది. గత మూడు యాసంగి సీజన్లలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో 12 నుంచి 59.36 శాతం పెరిగింది. వేసవిలో పెరిగిన వినియోగం,



వ్యవసాయ రంగంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా తదితర కారణాలతో విద్యుత్ వినియోగం పెరిగిందని విద్యుత్ శాఖ వెల్లడించింది. తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ పరిధిలో విద్యుత్ అంతరాయాలు 24.01 శాతం తగ్గగా, రాష్ట్రము మొత్తం మీద 23.64 శాతానికి తగ్గాయిన పేర్కొంది. సిబ్బంది, అధికారులు నిబద్ధతతో పని చేయడంతోనే ఎలాంటి అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ ముషారఫ్ ఫరూఖి తెలిపారు.

# సమన్వయంతో సమస్యలకు పరిష్కారం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై హైడ్రా, జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టాయి. విపత్తుల సమయంలో సంభవించే సంఘటనలతోపాటు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరు విభాగాలు సమీక్షించాయి. వరద ముప్పుతోపాటు, అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కె.ఇలంబర్తి మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తోపాటు..హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరద ముప్పు నివారణతోపాటు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో ప్రాంతాలవారీగా కమిటీలు వేయాలని నిర్ణయించారు. ఈ రెండు కమిటీలు ఎప్పటికప్పుడూ సమావేశమై, సమస్యలు ఉత్పన్నం కాకుండా సమన్వయంతో చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని తెలుసుకోవడమే కాకుండా, ఆయా ప్రాంతాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని భావించారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి, వారిని అప్రమత్తం చేయాలని ఓ నిర్ణయానికొచ్చారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.. వాటిని నివాసితులు, వాణిజ్యసముదాయాల యజమానులు పాటిస్తున్నారా అనేది తరచూ తనిఖీలు చేయాలని భావించారు. నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు, అక్కడ పరిస్థితి ఎలా ఉంది, వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన



చెత్తను తొలగించడం, కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి, వరద నీరు దగ్గర్లో చెరువుకు చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని భావించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడా జవాబుదారీ వ్యవస్థను రూపొందించినప్పుడే వరద ముప్పుతోపాటు అగ్ని ప్రమాదాలను నివారించగలమని వారు నిర్ణయానికొచ్చారు.

# చిన్నారుల సంరక్షణ లగ్జరీ కాదు.. ప్రాథమిక సేవ..రాజ్యసభ ఎంపి ఫౌజియా

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: చిన్నారుల సంరక్షణను లగ్జరీగా కాకుండా ప్రాథమిక సేవగా పరిగణించాలని రాజ్యసభలో ఎన్‌సిపి (ఎస్‌పి) ఎంపీ ఫౌజియా ఖాన్ మంగళవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీరో అవర్ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ భద్రతా దళాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సంస్థాగత సంస్కరణలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఇటీవల వైరల్‌గా మారిన తన ఏడాది వయసున్న బిడ్డను ఛాతీకి కట్టుకుని స్టేషన్‌లో గస్తీ నిర్వహిస్తున్న ఒక రైల్వే పోలీస్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) మహిళా కానిస్టేబుల్ ఫోటోను ఎంపి ప్రదర్శించారు. 'నారీ శక్తికి చిహ్నంగా ఆర్‌పిఎఫ్ ప్రశంసలు కురిపిస్తున్నా.. ఈ



ఫోటో వాస్తవానికి భద్రతా దళాలలో మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న వ్యవస్థాగత సవాళ్లను, పని చేసే తల్లులకు ప్రాథమిక మద్దతు అందించడంలో వ్యవస్థ వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది' అని ఆమె పేర్కొన్నారు. అలాగే, 'మహిళలు తమ వృత్తిపరమైన, ప్రసూతి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగేలా ప్రతిచోటా టాయిలెట్లు, క్రెచ్‌లు, శిశువు సంరక్షణ లేదా తల్లిపాలు ఇచ్చే గదులు అవసరం' అని స్పష్టం చేశారు.

# మనస్సాక్షిని కలిచివేసింది

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: 2021లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో నోటీసు ఇచ్చిన ఒక రోజు వ్యవధిలోనే ఓ న్యాయవాది, ఓ ప్రొఫెసర్, మరో ముగ్గురి నివాస గృహాలను రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేయడంపై సుప్రీంకోర్టు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'నోటీసు ఇచ్చిన 24 గంటల లోపే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్య న్యాయస్థానం మనస్సాక్షిని కలచివేసింది' అని న్యాయమూర్తులు అభరు ఎస్ ఓకా, ఉజ్జల్ భూయాన్‌తో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. కేసులో తీర్పు వెలువరించిన తర్వాత కూల్చివేసిన ఇళ్లను పునర్నిర్మించాల్సిందిగా అధికారులను ఆదేశిస్తామని తెలిపింది. 'ఇలాంటి చర్యలను సహించబోమని మీకు చెబుతున్నాం' అంటూ తీవ్రంగా స్పందించింది. సహజ న్యాయ సూత్రాల పట్ల ప్రభుత్వానికి కనీస గౌరవం ఉండాలని హితవు పలికింది.ల న్యాయవాది జుల్ఫికర్ హైదర్, ప్రొఫెసర్ అలీ అహ్మద్, ఇద్దరు వితంతువులు, మరో వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తమ నివాస గృహాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. దీంతో వారు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ భూమిని రాష్ట్ర ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్-రాజకీయ నేత అయిన అతిక్ అహ్మద్‌తో ముడిపెట్టడం సరికాదని వారు వాదించారు. అహ్మద్ 2023 ఏప్రిల్‌లో హత్యకు గురయ్యారు. 2021 మార్చిలో ఒక రోజు బాగా పొద్దుపోయిన తర్వాత అధికారులు తమకు కూల్చివేత నోటీసులు ఇచ్చారని, వీటిని న్యాయస్థానంలో సవాలు చేసేందుకు ఏ మాత్రం సమయం ఇవ్వకుండా ఆ మరునాడే కూల్చేశారని పిటిషనర్లు తెలియజేశారు. భూమిని లీజుకు తీసుకున్నామని, దానిపై యాజమాన్య హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నామని వివరించారు. అయితే పిటిషనర్లకు చట్టపరంగా ఎలాంటి హక్కులు లేవని, వారు ప్రభుత్వ భూమిని



ఆక్రమించుకున్నారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వాదించింది. కూల్చివేతలకు సంబంధించి పిటిషనర్లకు చాలా ముందుగానే మూడుసార్లు నోటీసులు అందజేశామని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు తెలియజేశారు. పిటిషనర్లు ఇళ్లు కోల్పోలేదని, వారు అక్కడ నివసించడం లేదని తెలిపారు. అయితే నోటీసులను పిటిషనర్లకు స్వయంగా అందజేయలేదని, వారి ఆస్తుల మీద అతికించారని, కేవలం తుది నోటీసును మాత్రమే పోస్టులో పంపారని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. 'మీరు అనుకున్నప్పుడే పోస్టులో పంపుతారు. ఇది ఒక ఎత్తుగడ' అని వ్యాఖ్యానించింది. అక్రమ నిర్మాణాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు సుప్రీం బెంచ్ సూచించింది. చట్ట ప్రకారం ముందుకు సాగాల్సి ఉంటుందని గుర్తు చేసింది. ఈ నెల ఐదవ తేదీన విచారణ జరిపిన సందర్భంలో కూడా యూపీ ప్రభుత్వాన్ని న్యాయస్థానం తప్పుపట్టింది. ఇలాంటి చర్యలు దిగ్భ్రాంతి కలిగిస్తాయని, తప్పుడు సంకేతాలు పంపుతాయని చెప్పింది.


# మహిళలను అంగడి వస్తువుగా చూడొద్దు..

ముషీరాబాద్ : అమృత్ తెలంగాణ:అందాల పోటీలతో మహిళలను అంగడి వస్తువుగా చూడకుండా మహిళలను గౌరవించే విధంగా, స్త్రీ ఔన్నత్యాన్ని చూపించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు అనసూయ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు విమలక్క అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఐద్వా కార్యాలయం వీరనారి ఐలమ్మ భవనంలో మంగళవారం ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అరుణ జ్యోతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.. అందాల పోటీలనేవి మహిళల శరీరాలను అవమానించడం తప్ప మరొకటి కాదన్నారు. అనసూయ మాట్లాడుతూ.. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అందాల పోటీల మీద ఖర్చు పెట్టే బదులు



ప్రజలకు విద్య వైద్య సౌకర్యాలు కల్పించేలా విధానాలు రూపొందించాలన్నారు. విమలక్క మాట్లాడుతూ.. ఒకవైపు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాల కోసం సమ్మెబాట పడుతుంటే.. మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ఎలా పెరుగుతాయో ప్రభుత్వాలు చెప్పాలని ప్రశ్నించారు.

# పదవి విరమణ పొందిన కొప్పుల దేవన్న సన్మాన కార్యక్రమం



మాల సంఘం ఆధ్వర్యంలో సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్లిపదవి విరమణ పొందిన కొప్పులలి దేవన్న సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కూడా కొప్పుల దేవన్న గజమాలతో ఘనంగా సత్కరిస్తూ వారు చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా వారు ఇకముందు జాతికి సేవల అందిస్తూ ఆయురారోగ్యాలతో జీవితాన్ని ఆనందంగా గడపాలని అధ్యక్షులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న సింగరి అశోక్ సూరం భగవాన్లు పాశం రాఘవేంద్ర ముచ్చ రఘు మలపతి సుభాష్ స్వామి పోశెట్టి పోశెట్టి మొదలగు సభ్యులు పాల్గొనడం జరిగింది..

# జమిలి ఎన్నికలపై అపోహలు వద్దు.. పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం.




జెమిని ఎన్నికలపై అవగాహన సదస్సులో బిజెపి నాయకులతో మాట్లాడుతున్న పార్లమెంట్ కన్వీనర్


నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 25 అమృత్ తెలంగాన నర్సాపూర్ జి మండల కేంద్రంలో మంగళవారం పద్మశాలి సంఘ భవన్ లో జమిలి ఎన్నికలపై అపోహలు వద్దని బిజెపి ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఆర్థిక ఇబ్బంది, దేశ రక్షణ తో అభివృద్ధి కుడా కుంటు పడకుండా దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, మండల కన్వీనర్ మిట్టపల్లి రాజేందర్,నాయకులు ప్రవీణ్ పటేల్, బీజేవైఎం పల్లపు రాజు, లక్ష్మణ్, హన్మాండ్లు, గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, రాము, సుదర్శన్ రెడ్డి, రాజేందర్ లు పాల్గొన్నారు..

# వెహికల్స్ చెకింగ్ లో మహిళా కానిస్టేబుల్లు




వెహికల్స్ చెకింగ్ చేస్తున్న మహిళ కానిస్టేబుల్లు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 25 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ యందు విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు మమత, వినితలు, మంగళవారం విధులలో భాగంగా మండల పరిధిలో గస్తీ తిరుగుతూ. వెహికల్ చెకింగ్ చేసి హెల్మెట్ ధరించని వారికీ మరియు సరిఅయినా పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారికీ జరిమానాలు విధించారు వాహనదారులు అన్ని పత్రాలు కలిగి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు



సరైన పత్రాలు లేని వాహనాలను ఆన్లైన్లో చెక్ చేస్తున్న మహిళ కానిస్టేబుల్లు

# బుద్ధుడు అంబేద్కర్ల మార్గంలో రావుల ప్రియా, గంగన్న కుటుంబం.





అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

నిర్మల్ / మార్చ్ 25 అమృత్ తెలంగాణ ) నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ లో నివాసముంటున్న రావుల ప్రియ, గంగన్న కుటుంబం వారి స్వ గృహం రాజగృహ లో అంబేద్కర్ జ్ఞాన దీక్ష, భీమ్ దీక్ష ను సోమవారం రోజు సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించారు. ఈనెల 15 వ తేదీ నుంచి ప్రారంభమైన అంబేద్కర్ జ్ఞాన దీక్ష భీమ్ దీక్ష లో భాగంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు బౌద్ధ ఉ పాసకులు మాట్లాడుతూ ప్రపంచంలో బుద్ధుని మార్గమే ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తుందని గౌతమ బుద్ధుని శాంతి మార్గమే ప్రజలందరికీ ఆదర్శం అని వక్తలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాలని అంబేద్కర్ సిద్ధాంతాలను అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజలందరికీ తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం రావుల ప్రియ, గంగన్న కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, గౌతమ బుద్ధుడు విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం పంచశీల్ ప్రార్థన చేశారు. తర్వాత అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథ పఠనాన్ని రావుల గంగన్న చదివారు. రావుల ప్రియ గంగన్న లను నిర్మల్ బుద్ధ విహార కమిటీ తరపున పూల బోకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. చివరకు వందన సమర్పణ తో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం అనంతరం రావుల ప్రియ, గంగన్న కుటుంబం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, కోశాధికారి ఎలుగు రాజన్న , గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ సానే, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, కోశాధికారి చేపూరి సిద్ధార్థ , తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, ఉ పాధ్యక్షులు ఈరోల్ల పురుషోత్తం, డాక్టర్ ఉత్తం, సింగరి జగదీశ్వర్, నవీన్, రావిన్, శైలజ, కుంటోల్ల స్వరూప రాణి, కుమారి కుంటోల్ల సంఘమిత్ర, దాడొల్ల అరుణ దంపతులు, గంధం విట్టల్ దంపతులు, రావుల చిన్నయ్య దంపతులు, మళ్ళాయి కరుణ సాయిలు దంపతులు, దమ్మ సేవకుడు మధుకర్ గాయక్వాడ్ కుటుంబ సభ్యులు సంఘర్ష్, ప్రాణాలి, చేతన్, ఉపాసిక ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి,







ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుంటాల మార్చ్ 25 అమృత్ తెలంగాణ కుంటాల మండలంలోని ఓలా గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమద్ పాషా, ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించగా ఆకార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బైంసా ఏఎంసీ వైస్ చైర్మన్ ఫారుక్ అహ్మద్, మరియు నాలం శీను , శంకర్ గౌడ్ కాక, మాక్బుల్, శ్రీనివాస్ గౌడ్,సదాశివ పటేల్, గజానాన్ పటిల్,రాజేందర్, ఉన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించకండి . పట్టణం లో ట్రాఫిక్ నియత్రణకు ప్రజలు సహకరించండి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను, యంత్రాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ మెషీన్ లను సరఫరా చేసిన జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయం లో జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లకు ట్రాఫిక్ నియత్రణ పరికరాలను సరఫరా చేసిన జిల్లా ఎస్పీ. పట్టణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కెమెరాలతో నిఘా ఉంచటం జరుగుతుంది కనుక ప్రజలు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలనీ మరియు అందరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేసారు. స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా లో ట్రాఫిక్ నియాత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా వాహనం నడుపరాదని, , రాంగ్ రూటు ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదమని, సెల్ఫోన్ డ్రైవింగ్ మరియు రేష్ డ్రైవింగ్ వల్ల మీకే కాకుండా ఎదుటి వారి ప్రాణానికి కూడా ప్రమాదం అని తెలియజేసారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరుగవన్నారు. ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా, ప్రమాదాలు గురైనప్పుడు ప్రాణనష్టం తగ్గించడానికి ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు అజయ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, నైలు, గోపినాథ్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఎచ్.ఓ లు ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం... వారికి మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉప అధ్యక్షులు సుంకేట మహేష్,



బైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆశ వర్కర్ల నిరసన కార్యక్రమం



తాసిల్దార్ కార్యాలయం నుండి నిరసనగ అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్తున్న ఆశ వర్కర్లు

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 25 అమృత్ తెలంగాణ, రాష్ట్ర ప్రభుత్వ దమన కాండ కు వ్యతిరేకంగా బైంసా పట్టణం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహం దగ్గర చెవులు, కళ్లు, నోరు మూసుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దీనికి మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు హాజరై మాట్లాడారు. ఆశలు తమ సమస్యల పరిష్కారం కోసం వైద్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందర శాంతి యుత పోరాటం చేస్తుంటే మహిళ ఉ ద్యోగులని చూడకుండా అత్యంత దారుణంగా పోలీసులతో వాళ్ళను ఇడ్చు కుంటూ అరెస్టులు చేశారు. అంతకు ఒక రోజు ముందు ఆశలను ముందస్తు హౌస్ అరెస్ట్ లు చేయడం ఎంత వరకు సమాంజసం అని ప్రశ్నించడం జరిగింది. గతంలో రేవంత్ రెడ్డి ఇదే ఆశలు పోరాటం చేస్తే వారి టెంట్ కిందకు వెళ్లి అనేక హామీలు ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడ్డాక ఇలా రోడ్డు పాలు చేసారు. కనీసం వినతి పత్రం తీసుకునే పరిస్థితి లో లేరు.ల అతి తక్కువ పారితోశకంతో పని చేస్తూ ఆరోగ్య శాఖ లో కీలక పాత్ర వహిస్తున్న పట్టించుకోక పోవడం చాలా దారుణం. కాబట్టి వెంటనే ఆశ వర్కర్స్ కు ఫిక్సిడ్ వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్, ఇ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల భవిష్యత్తు లో జరగ బోయే పోరాటానికి జనసేన పార్టీ పూర్తి మద్దతు నిస్తుందని తెలియచేస్తున్నాం. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ మండల అధ్యక్షురాలు మారకంటి విజయ, లక్ష్మి,భైంసా పట్టణ అధ్యక్షురాలు మౌనిక, ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్: పీఎం అవార్డ్స్-2024 కోసం దేశ వ్యాప్తంగా 426 ఆస్పిరేషనల్ బ్లాక్ లో టాప్-30 లో నార్నూర్ ఎంపికైన సందర్భం లో మంగళవారం కేంద్ర బృందం నార్నూర్ మండలం లోని జామడ , గుంజల, నార్నూర్ లోని ఎంపిడిఓ కార్యాలయం, నాగల్ కొండ లలో పర్యటించారు.

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ నీతి ఆయోగ్ కేంద్ర బృందం నార్నూర్ పర్యటన లో భాగంగా మంగళవారం డైరెక్టర్ మృత్యుంజయ ఝా , శుభోద్ కుమార్ డిప్యూటీ సెక్రటరీ లను స్థానిక పేన్ గంగా గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను, జ్ఞాపికను జిల్లా పాలనాధికారి రాజర్షి షా అందజేశారు జామడ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, శ్యామ్ మామ్ పిల్లల వివరాల పై ఆరా తీసి, సీమంతం కార్యక్రమం లో కార్యక్రమం లో పాల్గొని అనంతరం ఆశ్రమ ఉన్నత పాఠశాల జామడ యందు నీతి ఆయోగ్ కేంద్ర బృందం సందర్శించింది ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ గురించి పాఠశాల సిబ్బంది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు ల పాఠశాలలో కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతుల గురించి, అందిస్తున్న నాణ్యమైన విద్య పాఠశాలలో ఉన్నటువంటి కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ , డిజిటల్ క్లాసెస్ బోధన గూర్చి వివరించారు. పదవ తరగతి విద్యార్థుల 100% ఫలితాల కొరకు చేపట్టుతున్న "మిషన్ లక్ష్యం" ప్రణాళిక గురించి వివరించారు. గిరిజన బాలికలలో రక్తహీనత తో బాధపడుతున్నారని విషయమును గ్రహించి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఉట్నూర్ గ ప్రారంభించిన గిరిజన పోషణ్ మిత్ర కార్యక్రమం గురించి అదేవిధంగా విద్యార్థులకు వారానికి రెండుసార్లు ఇప్పపువ్వు లడ్డు, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, ఐరన్ మాత్రలు అందిస్తున్న విషయాలను సవివరంగా చెప్పారు. ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్ర సందర్శన దృశ్యమాధ్యమాలను చూపిస్తూ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. ఆంగ్ల భాష నైపుణ్యాభివృద్ధి కొరకు చేపట్టినటువంటి యంగ్ పోరిటెర్స్ క్లబ్ నిర్వహణ గురించి వివరించారు అందులో భాగంగా ఏడవ తరగతి అమ్మాయి మడవి తబిత ను యంగ్ ఒరేటర్స్ గురించి తన మాటల్లో చెప్పమన్నారు, విద్యార్థిని చాలా చక్కగా చెప్పడంతో షాలువతో సన్మానించి అభినందించారు. పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను తెలుసుకుంటూ పాఠశాల మొత్తము తిరిగి ప్రతి గది పరిశీలించారు పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్ బుధవారం బైంసాలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్.



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ రేపు అనగా బుధవారం రోజున( 26/03/2025) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ బైంసా క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది కూడా అందు బాటులో అంటారు. బైంసా సబ్ డివిజన్ లొ ఉన్నటువంటి పిర్యాదు దారులు ఎస్పీ నేరుగా పిర్యాదులు ఇవ్వవచ్చు.

## శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణిత గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుంజాల గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా








అమృత్ తెలంగాణ:గుంజాల గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందించిన ఆటవస్తువులు, అంగన్వాడి టీచర్లు తయారుచేసిన పౌష్టికాహారం , కిచెన్ షెడ్ ను పరిశీలించి మండల ప్రజాపరిషత్ పాఠశాల ను సందర్శించి విద్యార్థులతో, తల్లిదండ్రులతో ముచ్చటించి , టాయిలెట్స్ లను పరిశీలించి పల్లెదవాఖానను సందర్శించి అందిస్తున్న సేవలవివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే పీఎం కిసాన్ , భూసార పరీక్ష పత్రం, ఫార్మర్, ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పై రైతులతో సంభాషించారు. నార్నూర్ ఎంపిడిఒ కార్యాలయం లో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల ద్వారా తయారు చేసిన వస్తువులను పరిశీలించి, స్వయం సహాయక సంఘాల ద్వారా ఏడాది లో ఏం మార్పులు జరిగాయి, స్వయం సహాయక సంఘాలు ద్వార తీసుకున్న రుణాలు కట్టి ఎంత ఆదాయం పొందుతున్నారు, తదితర వాటి పై అడిగి తెలుసుకున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి , మార్పులు గురించి అడిగి తెలుసుకున్నారు. నార్నూర్ ఎంపిడిఒ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆకాంక్షిత జిల్లా లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పనుల తీరును , 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి , రక్త నిల్వల కేంద్రం, స్కానింగ్ కేంద్రాలను, ప్రసూతి వార్డు, లను పరిశీలించి టీబీ పేషెంట్లకు నిక్షయ పోషణ కిట్స్ ను అందించారు.

## తల్వార్ లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే లా వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు వ్యక్తిపై సుమోటో కేసు నమోదు.

### ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆమ్స్ ఆక్ట్ లో కేసు నమోదు.

### ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్.




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ కు సంబంధించిన సలీం ఖాన్ అనే వ్యక్తి సోషల్ మీడియా అయిన ఇన్స్టాగ్రామ్ లో తల్వార్లతో ఒక పోస్టును పెట్టడం జరిగింది, దానిని సుమోటో కేసు గా నమోదు చేసిన ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ సునీల్ సలీం ఖాన్, బంగారిగూడ కు సంబంధించిన వ్యక్తిపై ఆమ్స్ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఇదివరకే సలీం ఖాన్ అనే వ్యక్తి పలు ముఖ్యమైన కేసులలో నిందితుడుగా ఉన్న విషయాన్ని తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి వీడియో లు అయినా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతారని హెచ్చరించారు. అదేవిధంగా కత్తులతో కానీ తల్వార్లతో గాని బొమ్మ తుపాకులతో కానీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం ఆమ్స్ ఆక్టిలో కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆదిలాబాద్ సీసీఐ సాధన కమిటీ కార్యాచరణ ఇదే




ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ సీసీఐ సాధన కమిటీ సమావేశాన్ని మంగళవారం సాయంత్రం పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. భాగస్వామ్య పక్షాలతో పాటు మాజీ మంత్రి వర్యులు జోగురామన్న పాల్గొని పలు తీర్మానాలు చేసి తమ కార్యాచరణ ప్రకటించారు. మార్చ్ 28న సీసీఐ పోరాటానికి మద్దతు ఇవ్వడానికి వస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటన ను జయప్రదం చేయాలన్నారు. దీనికోసం వెయ్యి మందిని సమీకరించాలని 200 బైక్ లతో బైక్ ర్యాలీ నిర్వహించాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 1న ఛలో ఢిల్లీ నిర్వహించాలని 100 మంది జంతర్ మంతర్ దగ్గర ధర్నాలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఉద్యోగ, విద్యార్థి, కార్మిక సంఘాల నాయకులను కలవాలని పేర్కొన్నారు. ఉద్యమ ఫోటో ఫ్లెక్సీ లు పెట్టాలని ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు సీసీఐ సాధన పోరాట కమిటీ సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. కాగా ఈనెల 28 న ఉదయం 9 గంటల నుండి 10:30వరకు జాన్ వెస్లీ సీసీఐ పరిశ్రమ పరిశీలన ఉంటుందని ఉదయం 10:30 నుండీ సీసీఐ నుండీ బైక్ ర్యాలీ. ఉంటుందని పేర్కొన్నారు.

అనంతరం ఉదయం 11:30 బహిరంగ సభ ఉ ంటుందని వివరించారు. ఈ సమావేశంలో కన్వీ దర్శనాల మల్లేష్ -కన్వీనర్, కో కన్వీనర్ విజ్జగిరి నారాయణ, కొండ రమేష్, నల్ల నల్ల గణపతి రెడ్డి, లోకారి పోశెట్టి, రత్నపురం రమేష్, అగ్గిమల్ల గణేష్, సందీప్, బమాన్ జగన్, గణేష్ పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.!



పెద్దవూర :అమృత్ తెలంగాణ: విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఆయా తరగతులలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మంగళవారం మండల కేంద్రం లోని వండర్ కిడ్స్ పాఠశాల లో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలుతో పాటు 20 మంది విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా, జిల్లా అధికారుల పాత్ర ను నిర్వర్తించారు. డిఈఓ గా,పీఈటీలుగా, ఉపాధ్యాయులుగా, అటెండర్ గా విద్యా ర్థులు వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికీ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమం లో

పాఠశాలప్రిన్సిపాల్ ఎస్కే మౌలాలి వైస్ ప్రిన్సిపాల్ అశోక్,ఉపాధ్యాయులు తేజ, శుభాషిణి, రమ, ప్రశాంత్, పావని, అక్బర్, బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నివారణే వ్యాధికి పరిష్కారం..





అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: వ్యాధి ఏదైనా నిర్మూలన కంటే నివారణే పరిష్కారం అని వినాయక పురం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ రాందాస్ అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో భాగంగా సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని మండలంలోని వినాయక పురం,గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ వ్యాధి వ్యాప్తి,నివారణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు వస్తుంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో తెమడ,రక్త పరీక్షలు చేయించుకోవాలి అని,అది క్షయ అని నిర్ధారణ అయితే ఇది వ్యాధి బాధితుల తుంపర్లు గాలి ద్వారా మరొకరికి వ్యాప్తి చెందకుండా నోటికి దస్తీ లేక మాస్క్ వినియోగించాలని,పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గుమ్మడి వల్లి పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ మధులిక మాట్లాడుతు క్షయ వ్యాధి నివారణలో తెలంగాణ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండో స్థానం లో ఉందని తెలిపారు.వైద్యులు ఆదేశానుసారం క్రమం తప్పక మందులు వాడితే తిరిగి వచ్చే అవకాశం లేని జబ్బు క్షయ మాత్రమేనని అన్నారు. క్షయ నివారణ కార్యక్రమాన్ని దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో పర్యవేక్షిస్తున్న ఎస్టీ ఎస్(సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్) ఏ.వెంకట్ మాట్లాడుతూ ఈ రెండు మండలాల్లోని నాలుగు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రస్తుతం 100 మంది క్షయ వ్యాధికి చికిత్స పొందుతున్నారని,గతంలో కంటే వ్యాధి తీవ్రత తగ్గడంతో పాటు వ్యాధిగ్రస్థులు తగ్గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో మోహన్ ఏఎన్ఎం,ఎంఎల్ హెచ్ పీ లు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన



మల్హర్ రావు. :తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి నుంచి మండలంలోని తాడిచెర్ల, కిషన్ రావుపల్లి మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం రూ.33.70 కోట్ల నిధులు మంజూరు,అటవీశాఖకు పరిహారం చెల్లించడానికి ప్రత్యేక జీవో 113 తీసుకరావడమే కాక రూ.4.67 కోట్ల నగదు పరిహారం చెల్లించి అటవీశాఖ అడ్డంకులు తొలగించేలా మండల ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం చిరకాల కోరిక తీర్చిన రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబును మంగళవారం హైదరాబాద్ మంత్రి క్వాటర్స్ లో తాడిచెర్ల పిఏసిఎస్ ఇప్ప చైర్మన్ మొ0డయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విజ్ఞాన విహారయాత్రలకు వెళ్లిన అనంతారం మోడల్ స్కూల్

తిరుమలగిరి :అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా స్కూల్స్ (పీ ఎం శ్రీ ) పథకానికి తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ సెలెక్ట్ కావడం జరిగింది .అందులో భాగంగా పీఎం శ్రీ స్కూల్ కి సెలెక్ట్ అయినటువంటి పాఠశాలల కు ఉచితంగా ఎక్స్పోజర్ విజిట్ అవకాశం కల్పించడం జరిగింది. ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి హైదరాబాదు లోని బి.ఎమ్ బిర్లా ప్లానిటోరియం,మ్యూజియం, తెలంగాణ సచివాలయం, అంబేద్కర్ విగ్రహం లను సందర్శించారు. ఈ సందర్భంగా బిర్లా ప్లానిటోరియం ను ఉద్దేశించి ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ బిర్లా ప్లానెటోరియం ఖగోళ సందర్శనశాల ను 8 సెప్టెంబర్ 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రారంభించారని, ఈనాటి విద్యార్థులకు ఇది చక్కని విజ్ఞాన ప్రదర్శన అని చెప్పారు. ఆకాశం నక్షత్రాలు రోదసి గ్రహణాలు మొదలగు వాటి గురించి ఈ ఖగోళ శాలలో వివిధ భాషల్లో వివరిస్తూ చూపించే దృశ్యాలు నిజంగా ఆకాశంలో కనిపించే దృశ్యాలకు ఏమాత్రం తీసిపోవు అన్నారు. విశ్వాన్ని అర్థం చేసుకోవడంలో హై ఎనర్జీ ఫిజిక్స్ ఎంతో కీలకమైనదని, ఈ విషయంలో రేడియేషన్ల ప్రభావంతో వెలువడే వేడి వయొలెంట్ యూనివర్సల్ ప్రక్రియలు చాలా అద్భుతం అన్నారు. విజ్ఞాన శాస్త్రాన్ని విస్తృత పరిచేలా గెలాక్సీ సమూహాల్లోని అత్యంత ఉష్ణం కలిగిన



ఖగోళ దృశ్యాలు కళ్లకు కట్టినట్లు చూపెట్టడం చాలా అద్భుతం అన్నారు. ఇలాంటి విజ్ఞానం కలిగిన నక్షత్రశాలను ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ ఎక్స్పోజర్ విజిట్స్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం , చారిత్రక నేపథ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ విజ్ఞాన విహారయాత్రలో ఉపాధ్యాయులు మోహన్, వనిత, చాంద్ పాషా, ఇందిర, స్వాతి,భరత చారి, జగన్,నర్సయ్య, మధుకర్, లక్ష్మయ్య, యాకుబ్ పాషా, రాజు, వెంకటయ్య, జోసెఫ్, పద్మ, మరియు వీరమల్లు, సుధాకర్, రాములు, మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



సిద్దిపేట :అమృత్ తెలంగాణ: ముస్లిం సోదరులు సుఖ సంతోషాల మధ్య రంజాన్ పండుగను జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని పలు మసీదులకు ఇఫ్తార్ విందు నిమిత్తం పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ లో వద్ద ముస్లింలతో కలిపి ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, మధు, గయాజుద్దీన్, సోహెల్, సాహిల్, నజ్జు, ఫయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఆశాలు

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు రూ. 18 వేలు నిర్ణీత వేతనం ఇవ్వాలని సోమవారం తలపెట్టిన హెల్త్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టిన ఆశా లను అక్రమంగా లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి,నియోజక వర్గం కేంద్రం అయిన మూడు రోడ్ల కూడలిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు కు గత ప్రభుత్వ హయాంలో తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధికంగా సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల టెంట్లు వద్దకు ప్రస్తుత మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశ వర్కర్లకు మెరుగైన వేతనాలు,వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని అనేక వాగ్దానాలు ఇచ్చింది అని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలల కాలంలో ఏ ఒక్క రోజు కూడా ఆశ వర్కర్ల సమస్యల గురించి,వారి వేతనాలు పెంపుదల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కార్మిక వర్గం గొంతెత్తితే ,అక్రమ అరెస్టులు కు పూనుకుంటుందని అన్నారు.ప్రజల సమస్యలు కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు నిర్వహిస్తే



ప్రజా ఉద్యమాలను అణచి వేసిన ఏ పాలక పార్టీ కూడా ఎక్కువ కాలం మన లేదని అది గుర్తుపెట్టుకుని పరిపాలన కొనసాగించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల శ్రీను,నాయకురాలు లు కే.భారతి, చిలకమ్మ, నాగమణి, దుర్గమ్మ, శుభాని, బుల్లెమ్మ, రజిని, తిరుపతమ్మ, సిపిఎం మండల కార్యదర్శి సోడెం ప్రసాద్, మండల కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కుంజ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత




తొగుట :అమృత్ తెలంగాణ: మృతుని కుటుంబానికి మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి 50 కిలోల బియ్యం అందజేశారు. మంగళ వారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎండి ఖాసిం కొద్ది రోజుల క్రితం అనారో గ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకొని మాజీ ఎంపీటీసీ బాధిత కుటుంబాన్ని పరామర్శిం చి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి ఖాసిం మృతి చాలా బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబా నికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ గ్రామ యువ నాయకులు భీంరెడ్డి ప్రభా కర్ రెడ్డి, బుర్ర ఎల్లా గౌడ్, గజ్వేల్ కిషన్, ఎండి. గౌస్ పాషా, జహంగీర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కంట్రీమేట్ తపంచాను సీజ్ చేసిన పోలీసులు..

రాయికల్: అమృత్ తెలంగాణ:ఉత్తరప్రదేశ్ కు చెందిన పవన్,సునీల్ అనే వ్యక్తులు చింతలూరు గ్రామ పరిధిలోని బషీర్ పల్లెలో నివాసం ఉంటూ కూలీ పని చేసుకుని బతుకుతున్నారు.వారు కొద్దీ రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ నుండి అక్రమంగా ఒక కంట్రీమేడ్ తపంచా తీసుకొని వచ్చి అట్టి తపంచాను రహస్యంగా ఎవరికైనా అమ్మమని పవన్ కు సునీల్ అప్పగించగా సోమవారం పవన్ రామాజీపేట్ గ్రామంలో తపంచాను అమ్మడానికి ప్రయత్నించగా గ్రామస్తుల ఇచ్చిన సమాచారంతో పవన్ ను పట్టుకొని అతని వద్ద అక్రమంగా కలిగి ఉన్న ఒక కంట్రీమేట్ తపంచా,ఒక లైవ్ రౌండ్ ను సీజ్ చేసినట్లు ఎస్సై సి. హెచ్ సుధీర్ రావు తెలిపారు.


# టాప్ చెయిర్ కోసమైతే ఇలా కష్టమే..!



అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. అందం అభినయం ఉన్నా కూడా లక్ కలిసి రాని కొందరు హీరోయిన్స్ కెరీర్ లో వెనకబడుతుంటారు. కానీ అవన్నీ ఉన్నా కూడా సినిమాల సెలక్షన్ లో లేట్ చేస్తే ఆమెను కచ్చితంగా మాళవిక మోహనన్ అనాల్సిందే. సౌత్ లో ఇప్పటికే తన లుక్స్ తో ఆకట్టుకుంటున్న ఈ మలయాళ ముద్దుగుమ్మ క్రేజీ సినిమాలు చేస్తున్నా కూడా పెద్దగా అవకాశాలు రాబట్టుకోవట్లేదు. ఐతే ఛాన్సులు వస్తున్నా అమ్మడు చేయట్లేదా లేదా నిజంగానే అవకాశాలు రావట్లేదా అన్నది తెలియదు కానీ మాళవిక తన రేంజ్ పెంచుకోలేకపోతుంది. నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్! ప్రస్తుతం సౌత్ హీరోయిన్స్ కి మంచి డిమాండ్ ఏర్పడింది. ఇక్కడ ఉన్న వారినే బాలీవుడ్ లో కూడా తీసుకుంటున్నారు. ఐతే ఈ టైం లో మాళవిక మోహనన్ ఎందుకో వెనక పడింది. అందంతో పాటు అభినయం కూడా మెప్పించేలా ఉన్నా మాళవిక తన రేంజ్ సినిమాలు మాత్రం చేయలేకపోతుంది. 2019 నుంచి ఈ ఆరేళ్లలో కేవలం ఆరు సినిమాలు మాత్రమే చేసింది మాళవిక. ప్రస్తుతం అమ్మడు రెబల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్ సినిమా చేస్తుంది. ఈ సినిమా కోసం రెండేళ్లుగా కష్టపడుతుంది అమ్మడు. ఐతే రాజా సాబ్ ఛాన్స్ అందుకున్న తర్వాత తెలుగులో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయని టాక్. ఐతే వాటిని ఎందుకో మాళవిక చేయనని అనేసిందట. ఐతే ప్రతి హీరోయిన్ తమ కెరీర్ లో టాప్ లోకి వెళ్లాలని అనుకుంటారు. మాళవికకు ఆ ఆలోచనలు ఉన్నా.. అమ్మడి టాలెంట్ కి ఆ స్కోప్ ఉన్నా కూడా ఎందుకో బజ్ క్రియేట్ చేయలేకపోతుంది. రాజా సాబ్ తో పాటుగా మాళవిక కార్తితో సర్దార్ 2 సినిమాలో కూడా నటిస్తుంది మాళవిక. తమిళంలో వరుస సినిమాలు చేస్తూ వస్తున్న అమ్మడు తెలుగులో మాత్రం ఆఫ్టర్ రాజా సాబ్ అనే చెబుతుందట. పర్ఫెక్ట్ స్టార్ మెటీరియల్ అయిన మాళవిక ఇలా ఎందుకు చేస్తుంది అన్నది ఎవరికీ తెలియదు కానీ ఆమె ఫాలోవర్స్ మాత్రం మాళవిక స్టార్ క్రేజ్ వస్తే ఎంజాయ్ చేసేలా ఉన్నారు. తమిళ్ లో పేట, మాస్టర్, మారన్, తంగళాన్ సినిమాలు చేసిన మాళవిక అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తెచ్చుకోగా రాజా సాబ్ హిట్ పడితే మాత్రం అమ్మడికి మంచి క్రేజ్ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.

# నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్!

యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. నితిన్, శ్రీలీల జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించాడు. 'భీష్మ' సినిమా తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ట్రైలర్, టీజర్, సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ సినిమా మీద హై బజ్ క్రియేట్ అయింది. ప్రమోషన్స్ పరంగా ఈసారి మూవీ టీమ్ కొత్త స్ట్రాటజీ ఎంచుకుంది. అంతర్జాతీయ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సినిమాలో గెస్ట్ రోల్‌లో చూపిస్తూ, ఓ ప్రత్యేక లుక్, చిన్న క్లిప్ ద్వారా సినిమాకు ఫుల్ అటెన్షన్ తెచ్చారు. ట్రైలర్ రిలీజ్ సమయంలోనూ వార్నర్ హాజరై సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఇదే అంశాన్ని క్యాష్ చేసుకునేలా ప్రమోషన్ ప్లాన్ చేశారు. క్రికెట్ ఫ్యాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు, ఈ సినిమా రన్ టైమ్ రెండు గంటల 36 నిమిషాలు ఉండగా, కమర్షియల్ ఎంటర్టైనర్‌కు ఇది బాగా సరిపోతుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సార్ టాక్ ప్రకారం ఫస్ట్ హాఫ్ లో హై వోల్టేజ్ సీన్స్ తో, కామెడీ ప్రధానంగా ఉండగా, రెండో భాగంలో టర్నింగ్ పాయింట్స్, ట్విస్ట్‌లు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేస్తాయని తెలుస్తోంది. నితిన్, వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్‌ల మధ్య వచ్చే కామెడీ ఎపిసోడ్‌లు ఆడియన్స్‌ని థియేటర్‌లో ఓ పక్క నవ్విస్తూ మరో పక్క మాస్ ఫీల్ ఇస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండనుందని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. నితిన్ క్యారెక్టర్‌లో వేరియేషన్స్, గెటప్స్, ఎమోషన్స్, యాక్షన్, కామెడీ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ఓ పక్క కమర్షియల్ సటిస్ఫాక్షన్, మరోపక్క ఫ్రెష్‌నెస్ ఉంటుందని అంటున్నారు. ఇక డేవిడ్ వార్నర్ ఎంట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతను వచ్చే సన్నివేశం కాస్త అనూహ్యంగా ఉండి, ప్రేక్షకుల్లో




అలర్ట్ క్రియేట్ చేసేలా ఉంటుందని టాక్. అలాగే శ్రీలీల ఈ సినిమాలో చేసిన పాత్ర, డాన్స్‌లు, కామెడీ టైమింగ్ మరోసారి ఆమె టాలెంట్‌ను హైలైట్ చేస్తాయని సమాచారం. జివి ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి మరింత బలంగా నిలుస్తుందట. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతున్నాయి. మొత్తంగా సెన్సార్ టాక్, ఇండస్ట్రీలో ఉన్న బజ్ ప్రకారం చూస్తే 'రాబిన్ హుడ్' సినిమా నితిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచే అవకాశాలున్నాయన్న చర్చ బలంగా సాగుతోంది. మార్చి 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఓపెనింగ్స్ మొదలుకొని, వసూళ్ల వరకూ ఓ రికార్డు బ్రేకింగ్ రన్‌కి సిద్ధంగా ఉందని స్పష్టమవుతోంది.

# లెజెండ్ ఆఖరి సినిమా రిలీజ్ డేట్ ఇదే..!

దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఈ సినిమాను హెచ్. వినోద్ డైరెక్ట్ చేస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ గా నటించగా ప్రేమలు బ్యూటీ మమితా బైజు కూడా స్పెషల్ రోల్ లో నటిస్తుంది. దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఇక లేటెస్ట్ గా ఈ సినిమా రిలీజ్ డేట్ ని ఎనౌన్స్ చేశారు మేకర్స్. దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ను 2026 జనవరి 9న రిలీజ్ ఫిక్స్ చేశారు. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చింది. వచ్చే సంక్రాంతికి విజయ్ సినిమా వస్తుంది. పొంగల్ రేసులో దళపతి మూవీ వచ్చేందుకు సిద్ధమైంది దళపతి విజయ్ ఎన్నో సినిమాలు సంక్రాంతికి వచ్చి సూపర్ హిట్లు కొట్టాయి. ఐతే కెరీర్ లో చివరి సినిమాను కూడా పొంగల్ కి తీసుకొస్తున్నారు. లెజెండ్ దళపతి చివరి సినిమా కాబట్టి కె.వి.ఎన్ ప్రొడక్షన్ ఈ సినిమాను దళపతి ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా చేస్తున్నారు. సినిమా బడ్జెట్ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదని తెలుస్తుంది. డైరెక్టర్ వినోద్ కూడా విజయ్ ఆఖరి సినిమా కాబట్టి ఈ సినిమా కొన్నేళ్ల పాటు ఫ్యాన్స్ కి గుర్తుండిపోయేలా చేసేందుకు కృషి చేస్తున్నాడు. దళపతి ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ తో ఉన్నారు.




# హీరామండి బ్యూటీ స్టన్నింగ్ లుక్



వైరల్ బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌తో సంజీదా షేక్ పేరు మార్మోగింది. ఈ బ్యూటీ అద్భుతమైన అభినయం, హావభావాల గురించి యువతరంలో చర్చ సాగింది. వేశ్య పాత్రలో సంజీదా అభినయానికి వందశాతం మార్కులు వేసారు. బుల్లితెర నుంచి వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఇటీవల ఛాలెంజింగ్ పాత్రల్లో అవకాశాలు అందుకుంటోంది. ఇంతకుముందు హృతిక్ లోను ఈ భామ నటించింది. తైష్ (2020), కాళీ ఖుహీ (2020) లాంటి చిత్రాల్లోను నటించింది. ఇది మ్యాటర్! మరోవైపు సంజీదా వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత ఫ్యాబ్ లుక్ మ్యాగజైన్ కవర్ పేజీపై తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే ఫోజులిచ్చింది. సంజీదా బోల్డ్ గా తన అందాలను ఎలివేట్ చేసింది. పర్పుల్ కలర్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించిన సంజీదా.. కిల్లర్ లుక్‌తో కట్టి పడేస్తోంది. ఈ గౌన్ థై స్లిట్ ఎలివేషన్ తన ఆకర్షణను పెంచింది. ఇక తన మెడలో ఉన్న ఆ డిజైనర్ చైన్ అంతే ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ చేస్తున్నారు. శిష్యుడిని గురూజీ అంత భయపెట్టేస్తే ఎలా! 2024లో హీరామండితో గుర్తింపు పొందాక, 2025లో తన కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉత్సాహంతో కనిపిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com